# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

ఆదివారం 4 ఆగస్టు 2024 పేజీలు 8


## శ్రీశైలానికి సందర్శకుల తాకిడి.. భారీగా ట్రాఫిక్ జామ్





**హైదరాబాద్ పెన్ పవర్:**వీకెండ్ కావడంతో శ్రీశైలానికి సందర్శకుల తాకిడి మరింత పెరిగింది. శ్రీశైలం ఘాట్ రోడ్లన్నీ ట్రాఫిక్ జాం అయ్యాయి. దోమల పెంట ఫారెస్ట్ చెక్ పోస్టు నుంచి 12కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. జలాశయం గేట్లు ఎత్తడంతో డ్యామ్ చూసేందుకు రోడ్డుపక్కకు కవాహనాలు నిలిపివేయడంతో భారీగా ట్రాఫిక్ జాం అయినట్లు తెలుస్తోంది. ట్రాఫిక్ ను క్లియర్

- మిగతా 2లో...

# ఉప్పల్ -ఘట్‌కేసర్ ఫ్లైఓవర్‌ను... సందర్శించిన మంత్రి కోమటిరెడ్డి

## నిర్మాణ పనులను అధికారులతో కలిసి మంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలన..



ఉప్పల్ ఫ్లై ఓవర్ సందర్శనలో మంత్రి కోమటిరెడ్డి పత్రికా సమావేశం..



- ఫ్లై ఓవర్ సందర్శనలో కేసీఆర్, కేటీఆర్‌పై ఘాటు వ్యాఖ్యలు చేసిన మంత్రి కోమటిరెడ్డి..
- పదేళ్ళు అధికారంలో ఉండి..! హైదరాబాద్‌ను విశ్వనగరం చేస్తామన్నారని మంత్రి ఎద్దేవా..!
- ఆరేళ్ళు గడిచినా ఫ్లై ఓవర్ పనులు పూర్తి చేయలేక పోయారని విమర్శించారు..
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపించారు..
- రూ.200 నుండి 500 కోట్లు అదనపు వ్యయం అంచనా అవుతుందని తెలిపారు..
- ఫ్లైఓవర్ పనులు పూర్తిచేసి దసరా నాటికీ ప్రారంభిస్తామని మంత్రి తెలియజేశారు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 4:** ఉప్పల్ ఘట్‌కేసర్ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులతో కలిసి ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.. పనుల స్థితిగతులపై సంబంధిత అధికారులతో చర్చించారు.. ఫ్లై ఓవర్‌కు సంబంధించి మంత్రి కోమటిరెడ్డి అధికారులకు దిశానిర్ధేశం చేశాతు.. మంత్రి కోమటిరెడ్డి పత్రికా సమావేశంలో మాట్లాడుతూ..

-2లో

# గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తో ప్రత్యేకంగా భేటీ అయిన బీఎల్ సంతోష్

- హైదరాబాద్ విచ్చేసిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి
- రాష్ట్రంలో బీజేపీ కార్యకలాపాలపై ఆరా
- 8 ఎంపీ స్థానాలు గెలవడం బీజేపీకి శుభసంకేతమని వెల్లడి



హైదరాబాద్ పెన్ పవర్:బీజేపీ వ్యవస్థాగత జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ నేడు గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలో బీజేపీ కార్యకలాపాలపై ఆరా తీశారు. పార్టీ జాతీయ నాయకత్వం నిర్దేశించిన కార్యక్రమాల తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు, బీఎల్ సంతోష్ హైదరాబాదులోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో పార్టీ నేతలతో సమావేశమయ్యారు. తెలంగాణలో బీజేపీకి మంచి భవిష్యత్తు ఉందని, కార్యకర్తలు కలసికట్టుగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో 8 స్థానాలు గెలవడం

-2లో



## కేసీఆర్‌తో సబితా ఇంద్రారెడ్డి భేటీ.. అందుకేనా?

**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఆమె తనయుడు కార్తీక్ రెడ్డి కలిసి బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్‌తో తాజాగా భేటి అయ్యారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో పార్టీ మహిళా నేతలను సీఎం రేవంత్‌రెడ్డి అవమానించారని, అందుకు క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో అసెంబ్లీ అట్టుడికిపోయింది. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, సీఎంతో సహా కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం నడిచింది. ఈ వ్యవహారంపై కేసీఆర్ వివరాలు అడిగి తెలుసుకున్నట్లు బీఆర్ఎస్ పార్టీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. సబితా ఇంద్రారెడ్డి తనయుడు కార్తీక్ రెడ్డితో కూడా మాట్లాడి భవిష్యత్ కార్యాచరణపై గులాబీ బాస్ మాట్లాడినట్లు సమాచారం.

# ఉప్పల్-ఘట్‌కేసర్ ఫ్లైఓవర్‌ను.. సందర్శించిన మంత్రి కోమటిరెడ్డి..





**డిసెంబర్‌లో మూసీ నది ప్రక్షాళన పనులు చేపడతామని మంత్రి కోమటిరెడ్డి మీడియాతో పేర్కొన్నారు.. నవంబర్ ఒకటో తేదీ నుంచి అంబర్ పేట్ ఫ్లైఓవర్ ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు..3 నెలల్లో విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారి 6 లైన్ల రోడ్ పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాస్‌రాజ్, సెక్రటరీ హరిచందన, ఈ ఎన్‌సి గణపతి రెడ్డి, ఎంఓఆర్‌టిహెచ్ రీజినల్ ఆఫీసర్ రజాక్, కుష్వా (ఎన్‌హెచ్‌ఏఐ), మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.**

- మొదటి పేజి తరువాయి
6 ఏళ్ళు గడిచినా ఉప్పల్ ఫ్లైఓవర్ పూర్తి చేయకపోవడంలో గత ప్రభుత్వం తప్పిదమేనని అన్నారు.. పదేళ్ళు అధికారంలో హైదరాబాద్‌ను విశ్వనగరం చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ వచ్చారని..! 6 ఏళ్ళ అయినా ఉప్పల్ ఫ్లైఓవర్ పూర్తి చేయలేదని..! కేసీఆర్, కేటీఆర్ సిగ్గుపడాలని, మంత్రి ఘాటుగా స్పందించారు.. ఉప్పల్ ఫ్లైఓవర్‌పై రేవంత్‌రెడ్డి ఎంపీగా ఉన్నప్పుడే పార్లమెంట్‌లో 10 సార్లు ప్రస్తావనకు తెచ్చారని మంత్రి కోమటిరెడ్డి గుర్తు చేశారు..

## ఆర్.అండ్.బి, ఎన్‌హెచ్‌ఏఐ అధికారులతో మంత్రి రివ్యూ..

రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆర్‌అండ్‌బి, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులతో ఫ్లై ఓవర్ నిర్మాణంపై రివ్యూ నిర్వహించారు.. ఫ్లైఓవర్ పూర్తి చేయడానికి అదనపు వ్యయంపై సంబంధిత అధికారులతో చర్చించారు..

రూ. 200 నుండి 500 కోట్లు అదనంగా వ్యయాన్ని అంచనా వేశారు..10 రోజుల్లో ఉప్పల్ చౌరస్తా నుంచి ఘాట్‌కేసర్ ఓఆర్‌ఆర్ వరకు రోడ్ పనులు మరియు ఫ్లైఓవర్ పనులు ముగించి, దసరా నాటికీ ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు.. 18 నెలల్లో ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తి కావాలని, నేషనల్ హైవే అథారిటీ మరియు ఆర్ అండ్ బి అధికారులను మంత్రి ఆదేశించారు.. ఉప్పల్ ఫ్లైఓవర్ నిర్మాణ విషయంలో గత ప్రభుత్వం చేసిన అశ్రద్ధ అలసత్వం వలన పనులు పూర్తి కాలేదని..! ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తుందని తెలిపారు..

# హిమాచల్ ప్రదేశ్‌లో క్లౌడ్ బరస్ట్‌తో.. రెండు బ్రిడ్జీలు కొలాప్స్





**హైదరాబాద్ పెన్ పవర్:**హిమాచల్ ప్రదేశ్ లో క్లౌడ్ బరస్ట్ తో భారీ నష్టం జరిగింది. పెద్దఎత్తున వరదలు సంభవించడంతో.. మనాలి, లేహ్ మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. లహౌల్, స్పితిలో వంతెనలు కొట్టుకుపోయాయి. కొత్తగా నిర్మిస్తున్న మరో రెండు బ్రిడ్జిలు పూర్తిగా దెబ్బతిన్నాయి. దీంతో బార్డర్ రోడ్డు ఆర్గనైజేషన్ అధికారులు, ఆర్మీ మరమ్మత్తు చర్యలు చేపట్టింది. రెండు రోజులుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. తర్వలోనే వాహనాల రాకపోకలు ప్రారంభిస్తామన్నారు బీఆర్వో అధికారులు.

ఉత్తరాఖండ్ లో కురుస్తున్న వానలతో జనజీవనం స్తంభించింది. కొండచరియలు విరిగిపడటంతో.. కేదార్ నాథ్ వెళ్లే భక్తులు ఎక్కడికక్కడ చిక్కుకుపోయారు. సహాయక చర్యలు చేపట్టిన ఆర్మీ.. హెలికాప్టర్ లో ప్రయాణికులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది. జమ్మూకశ్మీర్ లోనూ భారీ వర్షాలతో రోడ్లు తెగిపోయాయి. గండేర్ బల్ జిల్లాలో వరదలతో శ్రీనగర్, లేహ్ మధ్య ప్రయాణాలు నిలిచిపోయాయి. దీంతో మణిగం దగ్గర కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. మరో రెండు రోజుల భారీ వర్షాలు ఉండటంతో.. ప్రజలను అప్రమత్తం చేశారు అధికారులు.

దేశంలో రుతుపవనాలు చురుగ్గా కదులుతన్నాయంది వాతావరణ శాఖ. దీంతో మధ్యప్రదేశ్, తూర్పు రాజస్థాన్, గుజరాత్, గోవా, మహారాష్ట్రలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలకు రెడ్ అలర్ జారీ చేసింది ఐఎండీ.

# శ్రీశైలానికి సందర్శకుల తాకిడి.. భారీగా ట్రాఫిక్ జామ్

- మొదటి పేజి తరువాయి
చేసేందుకు పోలీసులు అవస్థలు పడుతున్నారు.శ్రీశైలం జలాశయానికి ఎగువ పరీవాహక ప్రాంతాల నుంచి భారీగా వరద ఉధృతి పెరుగుతోంది. జలాశకం గేట్లు ఎత్తి 4 లక్షల క్యూసెక్కులకు పైగా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో నాగార్జునసాగర్ జలాశయానికి భారీగా వరద పోటెత్తింది. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 883అడుగులకు చేరింది. పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 215 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 210టీఎంసీలుగా ఉంది.

# గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తో ప్రత్యేకంగా భేటీ అయిన బీఎల్ సంతోష్

- మొదటి పేజి తరువాయి
శుభసంకేతమని, పరిస్థితులను సద్వినియోగం చేసుకుంటూ ముందుకుపోవాలని పేర్కొన్నారు.

పార్టీ బలహీనంగా ఉన్నచోట మరింత కష్టపడి పనిచేయాలని సూచించారు. త్వరలో పంచాయతీ ఎన్నికలు జరగనున్నందన, వాటిపై దృష్టి సారించాలని, గ్రామాల్లోనూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బీఎల్ సంతోష్ స్పష్టం చేశారు.

# ఆలయ పునర్నిర్మాణానికి.. రూ.1 లక్ష విరాళం..

## ఆదివారం అన్నదాన కార్యక్రమంలో ఆలయ కమిటికీ అందజేసిన దాత షాపూర్ భాను..

## సూరారం కాలనీలో నల్ల పోచమ్మ తల్లి ఆలయం పునఃప్రతిష్ఠ కార్యక్రమం..





**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, ఆగష్టు 4:** అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి ఓ భక్తుడు రూ.1 లక్ష విరాళంగా అందేసి దాతృత్వాన్ని నిరూపించుకున్నారు.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం కాలనీలో నల్ల పోచమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులు విగ్రహం పునఃప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా షాపూర్ భాను రూ.1 లక్ష విరాళంగా ఆలయ కమిటీకి అందజేశారు.. కాలనీలోని నల్ల పోచమ్మ దేవాలయం పున ప్రతిష్ట, సందర్భంగా ఆదివారం నల్ల పోచమ్మ దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఆలయ కమిటి ఆహ్వానం మేరకు అన్నదానం కార్యక్రమానికి హాజరైన షాపూర్ భాను విరాళంగా రూ.1 లక్ష కమిటీకి అందజేశారు.. ఈ సందర్భంగా ఆలయ పునర్నిర్మాణ కమిటి సభ్యులు మాట్లాడుతూ.. సూరారం కాలీ నల్ల పోచమ్మ అమ్మవారు ఎంతో మహిమగల చల్లని తల్లి అన్నారు..ఆదివారం జరిగిన అన్నదాన కార్యక్రమంలో దాదాపుగా వేయమందికి పైగా భక్తులు పాల్గొని అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారని వారున్నారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు వేణు ముదిరాజ్, యశ్వంత్ రెడ్డి, అనిల్ కుమార్, కృష్ణ, రాము, చందు, కృష్ణార్జున, పవన్, బాలకృష్ణ, బస్వరాజు, శ్రీనివాస్, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఈటెల రాజేందర్‌ను..కలిసిన ఎమ్మార్పీఎస్..

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపిన ఎమ్మార్పీఎస్..




**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, ఆగష్టు 4:** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు హర్షం వ్యక్తం చేస్తూ..! సహకరించిన మల్కాజిగిరి నియోజకవర్గం ఎంపీ ఈటెల రాజేందర్‌ను ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు.. ఆగస్టు 1న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చిందని..! వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కలిపిస్తూ ఆదేశాలు జారీ చేసిందని హర్షం వ్యక్తం చేశారు.. విద్యా,ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ ఎస్టీ వర్గీకరణ అవసరమని జస్టిస్ చంద్ర చూడు నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 నిష్పత్తితో తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తమకు అన్ని వేళలుగా అందుబాటులో ఉంటూ సామాజిక న్యాయం వర్గీకరణ కావాలని మొదటినుండి మాదిగలకు వెన్నుదన్నుగా ఉన్న ఈటెల రాజేందర్ అన్నను కలిసి ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందన్నారు.. ఈ సందర్భంగా రాజేందర్, మంద కృష్ణ మాదిగ..! 30 ఏండ్లు ఎమ్మార్పీఎస్ నాయకులు చేసిన పోరాటాన్ని కొనియాడుతూ ఎమ్మార్పీఎస్ నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.. ఎమ్మార్పీఎస్ నాయకులను ఈటెల శాలువాలతో సత్కరించి కప్పి అభినందనలు తెలియజేశారు.. బిజెపి పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఏనుగు సుదర్శన్ రెడ్డిని కూడా కలిశామని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు.. ఈ కార్యక్రమంలో "ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పి" జిల్లా ఇంచార్జ్ కేశపాగ రామచందర్ మాదిగ, ఎన్వై అశోక్ మాదిగ, ఎమ్మెస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బైరపోగు శివకుమార్ మాదిగ, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శివ, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి సిలవేరు శ్రీనివాస్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు రాసమల్ల యాదగిరి మాదిగ, జిల్లా మాదిగ యువసేన అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి పరశురాం ఇస్రం, రమేష్ మాదిగ, కే.కురుమయ్య, సంఘీ మహేష్, గడ్డం కురుమయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు నడిమీ దొడ్డి సలోమి తదితరులు పాల్గొన్నారు..

# బాలిక కిడ్నాప్ కథ సుఖాంతం..

## పోలీసుల అదుపులో కిడ్నాపర్



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ అబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిన్న కిడ్నాప్ కు గురైన బాలిక ప్రగతి (6) ఆచూకీ లభ్యమైంది. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం ఇనుమూల్ నర్వ గ్రామంలో కిడ్నాపర్ ను అదుపులోకి తీసుకొని హైదరాబాద్ తరలించిన పోలీసులు. హైదరాబాద్ అబిడ్స్ లో ఆడుకుంటున్న చిన్నారిని ఆటోలో ఎక్కించుకుని కిడ్నాప్ చేసిన నిందితుడు. కేసును సీరియస్ గా తీసుకున్న పోలీసులు వేగంగా దర్యాప్తు చేపట్టారు. సిటీ అంతా హై అలర్ట్ ప్రకటించారు. గల్లీగల్లీలో గస్తీ నిర్వహించి కిడ్నాపర్ ఆచూకీ రాబట్టారు. అనంతరం కిడ్నాపర్ ను ట్రేస్ చేసి రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం ఇనుమూల్ నర్వ గ్రామంలో అదుపులోకి తీసుకున్నారు. బాలిక సురక్షితంగా ఉందని పోలీసులు తెలిపారు. బాలికను, నిందితున్ని పోలీసులు అబిడ్స్ పోలీస్ స్టేషన్ తీసుకొస్తున్నారు.

# వనస్థలిపురం యువతి అత్యాచారం కేసులో కీలక పరిణామం

**హైదరాబాద్ పెన్ పవర్:** వనస్థలిపురం పరిధిలో ఉన్న శ్రీరస్తు బార్ అండ్ రెస్టారెంట్ మరియు హోటల్ మూసివేతకు సీపీ సుధీర్ బాబు ఆదేశాలిచ్చారు. వనస్థలిపురంలోని ఇదే హోటల్?లో ఇటీవల యువతి అత్యాచార ఘటన జరగడంతో పోలీసులు అలర్ట్ అయ్యారు. పగలు, రాత్రి తేడా లేకుండా కస్టమర్లను మద్యం సేవించడానికి మరియు గదులలో ఉండడానికి అనుమతిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఎలాంటి ప్రూఫ్స్ అడగకుండా హోటల్ గదులలో ఉండడానికి అనుమతిస్తున్నట్లు పోలీసులు తేల్చారు. చట్ట వ్యతిరేక చర్యలను ప్రోత్సహించి పరోక్షముగా రేప్?కి కారణమై, స్థానిక ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న శ్రీరస్తు బార్ %ు% రెస్టారెంట్ మరియు హోటల్ ప్రాంగణాన్ని (బొమ్మరిల్లు కాంప్లెక్స్) మూసివేయాలని పోలీసులు నిర్ణయించారు. ఉద్యోగం వచ్చిందని పార్టీ ఇచ్చిన చిన్ననాటి స్నేహితురాలిపై అత్యాచారం చేసిన ఘటన ఈ హోటల్ గదిలోనే జరిగింది.





సంతోషంలో పార్టీ ఇచ్చిన ఆమెను మద్యం తాగించి రేప్ చేశారు. హైదరాబాద్?కు చెందిన ఓ యువతి (24) కి ఇటీవల ఒక సాఫ్ట్?వేర్ కంపెనీలో ఉద్యోగం వచ్చింది. హయత్ నగర్ లెక్చరర్ కాలనీకి చెందిన ఎడ్ల గౌతమ్ రెడ్డి (26).. బాధితురాలికి స్కూల్ మేట్. ఉద్యోగం వచ్చినందుకు పార్టీ ఇవ్వాలని యువతిని అతను ఒత్తిడి చేశాడు. ఇందుకు యువతి అంగీకరించింది. సోమవారం సాయంత్రం స్నేహితుడికి పార్టీ ఇవ్వడానికి వనస్థలిపురానికి వచ్చింది. ఇద్దరూ కలిసి ఓంకార్ నగర్‌లో ఉన్న బొమ్మరిల్లు గ్రాండ్ రెస్టారెంట్‌కు వెళ్లారు. రెస్టారెంట్‌లో గౌతమ్ రెడ్డి మద్యం తాగాడు. యువతికి కూడా బలవంతంగా మద్యం తాగించాడు. తరువాత రెస్టారెంట్ కింద ఉన్న హోటల్ గదిలోకి తీసుకెళ్లాడు. బాధితురాలు అప్పటికే మత్తులో ఉంది. ఇదే అదునుగా ఆమెపై గౌతమ్ అత్యాచారం చేశాడు. అప్పటికే ఆ గదిలో గౌతమ్ రెడ్డి స్నేహితుడు మునగాల శివాజీ రెడ్డి (30) అలియాస్ చింటూ రెడ్డి ఉన్నాడు. అతను కూడా యువతిపై అత్యాచారం చేశాడు.

**బాధితురాలి అరుపుతో పారిపోయిన నిందితులు**

ఇద్దరు అత్యాచారం జరపడంతో యువతికి తీవ్ర రక్తస్రావం అయ్యింది. స్పృహ నుంచి తేరుకున్న బాధితురాలు ఇద్దరిని చూసి కేకలు వేసింది. దీంతో హోటల్ సిబ్బంది గదికి రావడంతో గౌతమ్ రెడ్డి, శివాజీ రెడ్డి పారిపోయారు. బాధితురాలు తనకు జరిగిన ఘోరాన్ని తన స్నేహితులకు చెప్పడంతో వారు వనస్థలిపురం పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని బాధితురాలిని హాస్పిటల్‌కు తరలించారు. గౌతమ్ రెడ్డి, శివాజీ రెడ్డిని అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.

# కేబుల్ బ్రిడ్జిపై రోడ్డు ప్రమాదం.. ఇద్దరు యువకులు స్పాట్ డెడ్

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్?లోని కేబుల్ బ్రిడ్జిపై రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్?పై వెళుతున్న ఇద్దరు యువకులు బ్రిడ్జి పైన ఉన్న డివైడర్?ని ఢీ కొట్టి కిందపడ్డారు. ఈ ఘటనలో బ్రిడ్జిపై నుంచి కిందపడి అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఓవర్ స్పీడ్?తో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు.



ఇక మరో ఘటనలో.. రాయదుర్గంలో కారు డివైడర్?ను ఢీ కొట్టడంతో ఇద్దరు స్పాట్?లోనే ప్రాణాలు కోల్పోయారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో మరో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు యువకులు మృతి చెందారు. ఈ ఘటన తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లాకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రోహిత్, జాబ్ సెర్చింగ్?లో ఉన్న బాల ప్రసన్న తెల్లవారుజామున మసీద్ బండ నుంచి హఫీజ్?పేట్ వైపు బైక్?పై వెళుతున్నారు. కొత్తగూడ ఫ్లైఓవర్?పై అతి వేగంగా, నిర్లక్ష్యంగా బైకు నడపడటంతో ఫ్లైఓవర్ గోడను ఢీకొని ఫ్లైఓవర్ పై నుంచి కింది పడ్డారు. కిందపడిన ఇద్దరి తలలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానిక హాస్పిటల్?కు తరలించారు. చికిత్స పొందుతూ ఇద్దరూ మృతి చెందారు. ఈ ఘటనపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఉస్మానియా హాస్పిటల్?కు తరలించారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మరో ఘటనలో ఒకరు చనిపోయారు. తెల్లవారుజామున %ఖానాదీ%, హైటెక్ సిటీ మార్గంలో యశోద హాస్పిటల్ దగ్గర ఫ్లైఓవర్?పై లారీ ఢీ కొని స్వామి శంకర్ అనే వ్యక్తి మృతి చెందాడు. ప్రవీణ్, స్వామి శంకర్ బైకుపై వెళుతుండగా ఈ ఘటన జరిగింది. ప్రవీణ్ నిర్లక్ష్యంతో అతివేగంగా బైకు నడిపిన కారణంగానే ప్రమాదం జరిగిందని మాదాపూర్ పోలీసులు తెలిపారు. ఫ్లైఓవర్?పై లారీ ఢీ కొట్టడంతో బైక్ వెనుక కూర్చున్న స్వామి శంకర్ ఫ్లైఓవర్?పై నుంచి కిందపడి మృతి చెందాడు. బైకు నడుపుతున్న ప్రవీణ్ హాస్పిటల్?లో చికిత్స పొందుతున్నాడు. బైకు నడుపుతున్న ప్రవీణ్?పై పోలీసులు కేసు నమోదు చేశారు. వీకెండ్?లో ఒక్కరోజే హైదరాబాద్ నగరంలో ఇన్ని రోడ్డు ప్రమాదాలు జరగడం, ఇంత మంది చనిపోవడంతో నగరవాసుల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# రీల్స్ కోసం డేంజరస్ ఫీట్: హైస్పీడ్?లో ఉన్న రెండు స్పోర్ట్స్ కార్లపై దూకిన YouTube స్టార్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎంత సాహసం.. ఏమాత్రం అంచనాలు తప్పినా.. ప్రాణాలు పోతాయి.. అయినా అడ్వెంచర్ చేయాలని నిర్ణయించుకున్నాడు.. ఎవరూ ఊహించని, చూడని ఫీట్ సాధించాడు యూట్యూబర్.. రీల్స్ చేస్తూ యూట్యూబ్ లో ఫేమస్ అయిన IShowSpeed యూట్యూబర్ డారెన్.. రెండుకార్లను లైవ్ ఆన్ స్ట్రీమ్ పై సక్సెస్ ఫుల్ గా దూకడం ద్వారా ఇంటర్నెట్ లో సంచలనం సృష్టించాడు. ఈ ప్రమాదకరమైన స్టంట్ వద్దు అని ఎంతమంది వారించిన డారెన్ ఊరుకోలేదు.. తాను ఈ ఫీట్ చేసి తీరుతానని చెప్పి అనుకున్నట్లుగానే సక్సెస్ సాధించి చూపించాడు.. ఈ డేంజరస్ ఫీట్ తర్వాత డారెన్ ఆనందానికి అవధుల్లేవు.. ఇంటర్నెట్ లో హల్ చల్ చేస్తున్న యూట్యూబర్ డారెన్ డేంజరస్ ఫీట్ కు సంబంధించిన వీడియో సోషల్ మీడియా ప్లాట్ ఫాంలుX, టిక్ టాక్, Reddit లలో వైరల్ అవుతున్నాయి. ఈ వీడియోలో డారెన్ తన సాహసోపేతమైన ప్రమాదకరమైన స్టంట్ ను చూపిస్తుంది. వేగంగా వస్తున్న రెండు స్పోర్ట్స్ కార్లు.. వాయు వేగంలో డారెన్ వైపు దూసుకువస్తున్నట్లు కనిపిస్తుంది. స్పోర్ట్స్ కార్ల స్పీడ్ ను అంచనా వేసుకొని అందుకు తగ్గట్టుగా పైకి సక్సెస్ ఫుల్ వాటిపై జంప్ చేశారు డారెన్. ఈప్రమాదకర ఫీట్ లో ఏమాత్రం అంచనా తప్పినా పైప్రాణాలు పైకే పోవడం ఖాయం.. అటువంటి ఫీట్ మరీ.. ఎంతమంది తన అనుచరులు వారిస్తున్నా డారెన్ ఈ ఫీట్ చేశారు.. సక్సెస్ ఫుల్ ఫీట్ తర్వాత డారెన్ ఆనందానికి అంతులేదు..

ఈ ఫీట్ కు ముందు " నా వయస్సు 30.. నాకు కేవలం 30 సెకన్లు.. 30 సెకన్లు టైం ఇవ్వండి .. నేనేంటో చూపిస్తాను అంటూ డారెన్ తన వారితో వాదనకుదిగాడు.. అయితే వారు ఒప్పుకోలేదు.. ఎలాగోలా వారిని ఒప్పించి ప్రాణాలు పణంగా పెట్టి డారెన్ ఈ ఫీట్ ను సాధించాడు.. రీల్స్ కోసం డారెన్ చేసిన సాహసం మెచ్చుకోకతప్పదు.. అని నెటిజన్లు అప్రిషియేట్ చేస్తున్నారు. కానీ ఇలాంటి ఫీట్ చేయడం అవసరమా.. ప్రాణాల మీదకు తెచ్చుకోవడమెందుకు? అని కొందరు నెటిజన్లు అంటున్నారు. ఏదీ ఏమైనా డారెన్ ఓ గ్రేట్ ఫీట్ సాధించాడు.. గ్రేట్ గ్రేట్..

# భవిష్యత్ తరాలకు మేలు.. కొత్త రెవెన్యూ చట్టంపై నిపుణుల స్పందన




**హైదరాబాద్ పెన్ పవర్:**డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన చర్చా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూ చట్టాల నిపుణులు భూమి సునీల్‌కుమార్, ఉస్మానియా వర్సిటీ లా ప్రొఫెసర్ జీబీరెడ్డి, విశ్రాంత రెవెన్యూ అధికారులు రవీంద్రబాబు, బాలరాజు, డిప్యూటీ కలెక్టర్లు కె.రామకృష్ణ, రమేష్ లొలేవార్ పాల్గొని మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా భారత రాజ్యాంగం ఏ విధంగానైతే రూపకల్పన జరిగిందో.. అదే తరహాలో కొత్త ఆర్వోఆర్ చట్టం-2024 ముసాయిదా ఉందని భూ చట్టాల నిపుణులు భూమి సునీల్ కుమార్ అన్నారు. రాజ్యాంగం రూపకల్పన సమయంలోని ప్రపంచ దేశాలలో ఉన్న మంచిని తెచ్చి మన రాజ్యాగంలో రాసుకున్నట్టుగా ఈ చట్టంలో కూడా దేశంలోని 18 రాష్ట్రాలలో ఉన్న ఆర్వోఆర్ చట్టాలను అధ్యయనం చేసి అందులో ఉన్న మంచిని తీసుకున్నట్టుగా తెలిపారు. డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఆర్వోఆర్ చట్టం-2024 ముసాయిదాపై బేగంపేటలోని టూరిజం ప్లాజాలో రాష్ట్రంలోని డిప్యూటీ కలెక్టర్లు, తహశీల్దార్లతో చర్చా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇప్పటికే 1936, 1948,1971, 2020లలో మొత్తం నాలుగు సార్లు ఆర్వోఆర్ చట్టాలు వచ్చాయన్నారు. ఇప్పుడు రాబోయే ఐదో ఆర్వోఆర్ -2024 చట్టానికి ప్రత్యేకత ఉందన్నారు. రాబోయే 10-20 ఏళ్లను దృష్టిలో ఉంచుకొని ఈ చట్ట రూపకల్పన జరిగిందన్నారు. స్వాధీనంలో భూమి, చేతిలో పట్టా, రికార్డులో పేరు ఈ మూడు ఉన్నప్పుడే ఏ రైతుకైనా సంపూర్ణ భూమి హక్కులు దక్కుతాయన్నారు. వీటి కేంద్రంగానే కొత్త చట్టం ఉండబోతుందన్నారు. వ్యవసాయ భూములకు ఏ విధంగానైతే భూమి హక్కుల రికార్డు ఉంటుందో.. కొత్త చట్టంలో వ్యవసాయేతర భూములకు కూడా భూమి రికార్డు రాబోతుందన్నారు. దేశంలో వస్తున్న మార్పులకు, కేంద్ర ప్రభుత్వం తెస్తున్న భూ విధానాలకు అనుగుణంగా కొత్త చట్టం ఉందన్నారు. కొత్త చట్టంపై విమర్శలు చేయడం కంటే.. సలహాలు, సూచనలు చేయాలని కోరారు.

**రైతు సేవలో చట్టం**

రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం కావడంతో రైతులకు, ప్రజలకు సేవలు దూరమయ్యాయని డిప్యూటీ కలెక్టర్ సంఘం అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు, ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందాలంటే కొత్త ఆర్వోఆర్ చట్టంతోనే సాధ్యమన్నారు. క్షేత్ర స్థాయిలో భూ పరిపాలన వ్యవస్థలను బలోపేం చేస్తూ రైతులకు భూ సమస్యలను పరష్కరించేందుకే కొత్త చట్టం యొక్క ఆవశ్యకత ఏర్పడిందన్నారు. చట్టం అంటే ఎక్కడో కూర్చేని చేస్తే దాంతో ప్రజలకు సేవలు అందవన్నారు. ప్రజల నుంచే చట్టం రావాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కొత్త చట్టం యొక్క ముసాయిదాను పబ్లిక్ డొమైన్‌లో ఉంచిందన్నారు. గత పాలకులు చట్టాన్ని చేసి ప్రజల ముందుకు తెచ్చేవారని గుర్తు చేశారు. ఈ ప్రజా ప్రభుత్వం ముసాయిదాను తీసుకొచ్చి ప్రజాభిప్రాయా ల్ని కోరడం అనేది ఒక చరిత్రగా పేర్కొన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రూల్స్ ని కూడా మార్చుకొనే వెసులుబాటు ఈ చట్టంలో ఉందన్నారు. కొత్త చట్టంతో క్షేత్రస్థాయిలో రెవెన్యూ సేవలు అందడంతో పాటు సమస్యలను కూడా అక్కడే పరిష్కరించునే విధానం రాబోతుందన్నారు. గ్రామానికో రెవెన్యూ అధికారి కూడా అందుబాటులో ఉంటూ సేవలంధించే రోజులు కూడా రాబోతున్నాయన్నారు. ప్రస్తుతం ఉన్న చట్టంలో ఏ చిన్న సమస్య వచ్చిన రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల నుంచి సీసీఎల్ఏకు రావాల్సిన పరిస్థితి ఉందన్నారు. కొత్త చట్టంలో అధికారుల వికేంద్రీకరణతో ప్రజలకు గ్రామ, మండల స్థాయిలోనే అన్ని రకాల సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు.

**రైతులకు చుట్టంగా చట్టం**

కొత్త రెవెన్యూ చట్టం పేదలకు, రైతులకు చుట్టంగా మారనుంది. ఒక్కరిద్దరి కోసం కాకుండా తెలంగాణ ప్రజల భవిష్యత్తు తరాలకు కూడా ఉపయోగపడే విధంగా ఆర్వోఆర్ చట్టం - 2024 ముసాయిదా ఉంది. ప్రపంచంలో, దేశంలో మారుతున్న పరిస్థితులకు, రోజురోజుకు పెరిగి పోతున్న ఆధునిక సాంకేతిక పరిజానానికి అనుగుణంగా చట్ట రూపకల్పన చేశారని పలువురు వక్తలు

కొనియాడారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఎన్ఆర్ సరిత, వైస్ ప్రెసిడెంట్లు శకుంతల, శ్రీనివాస్, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.రాములు, సెక్రటరీ జనరల్ ఎల్.పూల్‌సింగ్ చౌహాన్, ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, మహిళా విభాగం అధ్యక్షురాలు పి.రాధా, కోశాధికారి శ్రీనివాసశంకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం ఆరోపణలు.. మహిళను చితకబాదిన పోలీసులు

**హైదరాబాద్ పెన్ పవర్:**బంగారం దొంగతనం చేశారనే ఆరోపణలతో అనుమానితులను అదుపులోకి తీసుకొన్న పోలీసులు దళిత మహిళ అని చూడకుండా దారుణంగా కొట్టిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ అమానుష ఘటన సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో చోటుచేసుకుంది. గత నెల 24 షాద్ నగర్ పట్టణం లోని అంబేద్కర్ కాలనీకి చెందిన సునీత, భీమయ్య దంపతుల ఇంటి పక్కన నివాసం ఉంటున్న నాగేందర్ అనే వ్యక్తి వీరిపై దొంగతనం చేశారని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సునీత, భీమయ్య తో పాటు వారి 13 ఏళ్ళ కుమారుడు జగదీష్ నీ పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్ళారు. అనంతరం భర్తను వదిలేసి డిటెక్టివ్ సీఐ రామిరెడ్డి అతని సిబ్బంది బాధితురాలు సునీత ను కుమారుడి ముందే విచక్షణ రహితంగా కొట్టడం తో తీవ్రంగా గాయపడింది. దొంగతనం చేసినట్లు ఒప్పుకోవాలని సీఐ రామిరెడ్డి తీవ్రంగా



కొట్టడం తో స్పృహ కోల్పోయి పడిపోవడంతో ఇంటికి పంపించారని బాధితురాలు వాపోతోంది. 24 తులాల బంగారం, 2 లక్షల నగదుకు గానూ కేవలం ఒక తులం బంగారం, నాలుగు వేల నగదు రికవరీ చేశామని పోలీసులు చెబుతున్నారు. మహిళ పై నాన్ బెయిలబుల్ సెక్షన్లు నమోదు చేసి పది రోజులు గడుస్తున్నా రిమాండ్ చెయ్యకుండా ఇంటికి పంపించి వేయడం వెనుక పోలీసులు కొట్టిన దెబ్బలకు మహిళ గాయపడటమే కారణంగా తెలుస్తుంది. ఒక వేళ నిజంగా దొంగతనం చేస్తే రిమాండ్ తరలించాలి గానీ ఒక దళిత పేద మహిళ పై విచక్షణ రహితంగా దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.


# చెన్నూరులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వివేక్



**హైదరాబాద్ పెన్ పవర్:** చెన్నూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ఇవాళ శంకుస్థాపన చేశారు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. మౌలిక సదుపాయాల కల్పన కోసం మూడు కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. క్యాతనపల్లి రెండవ వార్డ్ జ్యోతి నగర్ లో 30 లక్షలతో నిర్మించనున్న సైడ్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేశారు. భరత్ నగర్ లో 60 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులు, వీఆర్ కన్వెన్షన్ పరిధిలో 49 లక్షలతో సైడ్ డ్రైనేజ్ పనులు, అమ్మ గార్డెన్ లో 94 సైడ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు ఇవాళ శంకుస్థాపన చేశారు. ఆగస్టు 4న ఒకే రోజు రెండు కోట్ల 33 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అభివృద్ధి పనుల పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు., సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

క్యాతనపల్లి మున్సిపాలిటీలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించారు. ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.అనంతరం మందమర్రి ఏరియా సింగరేణి జిఎంతో కలిసి విద్యార్థులు స్కూల్ స్టాఫ్ తో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్కూల్లో కిచెన్, టాయిలెట్స్, సరిపోవడంలేదని భవనం రూఫ్ పగిలిపోవడంతో వర్షపు నీరు క్లాస్ రూముల్లోకి రావడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు విద్యార్థులు.దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి 20 లక్షల రూపాయలతో డిఎంఎఫ్టి నిధులతో అభివృద్ధి పనులు చేపడుతామని హామీ ఇచ్చారు. వర్షాకాలం తర్వాత టాయిలెట్స్, భవనం పైకప్పు రిపేర్ పనులు ప్రారంభిస్తాని తెలిపారు.

# కూకట్ పల్లి పీఎస్ లో ఓ రిపోర్టర్ పై కేసు

**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ కూకట్ పల్లి పీఎస్ లో ఓ రిపోర్టర్ పై కేసు నమోదు అయింది. రిపోర్టర్ కోనకంచి కృష్ణ తనను బెదిరిస్తున్నాడంటూ ఓ బిల్డర్ ఉమాశంకర్ పోలీసులకు కంప్లైట్ చేశాడు. కూకట్ పల్లి వివేకానందనగర్ లో కన్ స్ట్రక్షన్ బిల్డింగ్ లో... రిపోర్టర్ కృష్ణ ఓ ఫ్లాట్ బుక్ చేసుకున్నట్లు బిల్డర్ చెప్పాడు. ఐతే ఫ్లాట్ కు డబ్బులు ఇవ్వకుండా రిపోర్టర్ బెదిరిస్తున్నాడని బిల్డర్ ఆరోపిస్తున్నాడు. తనపై భౌతికంగా దాడి చేసే అవకాశం ఉందని పోలీసులకు కంప్లైంట్ చేశాడు బిల్డర్ ఉమాశంకర్.

# తెలంగాణ కల్చర్ ఇదే! చక్కెర కుడుకలు, గంగదర్వాజ

**హైదరాబాద్ పెన్ పవర్:**ఒక మంచి పుస్తకం చదివితే చెప్పలేనంత సంతోషం, డా?మట్టా సంపత్?కుమార్ రెడ్డి రాసిన 'గంగదర్వాజ' మంచి పుస్తకం మాత్రమే కాదు. తెలంగాణ జాతి జీవనసారం. 'గంగదర్వాజ' ఎంత మంచి పేరు! మనిషి జీవితం నీళ్ళతోనే ముడిపడి ఉంది. తెలంగాణాలో 'గంగ' అంటే నీళ్ళకు పర్యాయపదం. కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలకు నదులు ఉత్తరం వైపునే ఉంటాయి. అందుకే ఇంటికి ఉత్తర ద్వారాన్ని 'గంగదర్వాజ' అంటారు. ఇంటికి గంగదర్వాజ వల్ల కలిగే ఉపయోగాలను ఈ పుస్తకంలో చదివి ఆశ్చర్యపోతాం. తెలంగాణ తిండ్లు, పండుగలు, ఆచారాలు, వ్యవహారాలు, కష్టాలు, సుఖాలు, సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మీయతలు, అనుబంధాలు, సామెతలు మొదలైనవెన్నో ఇందులో ఉన్నాయి. అవన్నీ తెలంగాణ తెలుగు భాషలో ఉండడం, అన్నీ ముచ్చట పెట్టినట్లే ఉండడం విశేషం. అందుకే దీనికి 'తెలంగాణ సంస్కృతి మురిపాల ముచ్చట్లు' అనే క్యాప్షన్ ఇచ్చాడు.




మనదేశం ప్రధానంగా వ్యవసాయిక దేశం. మగడు దున్నుతూ ఉంటే... భార్య విత్తనాలు వేసుకుంటూ పోతుంటే ఆ దృశ్యం నయనానందకరం. చద్ది అన్నం తెచ్చి ఒకరికొకరు తినిపించుకుంటుంటే– ఎంతటి అనురాగం. వాళ్ళు పండించే పంట వాళ్ళకోసమేనా? జాతికోసం. "కాపు అంటే పంటను కాపాడే సంరక్షకుడు. కాపు కాసేది ఒక్క పంటనేనా? కాదు. ప్రకృతిని, ప్రాణికోటిని, మానవ సమూహాన్నీ సమస్తంగా కాపు కాస్తడు. కర్షకుడు లోక రక్షకుడు" అంటూ రచయిత కర్షకునికి కనకాభిషేకం చేశాడు.

**ఏరు అంటే అరుక/నాగలి. వాక అంటే చాలు/ప్రవాహం.**

ఏరువాక అంటే నాగలికట్టి మొదటి చాలు వేసుడన్నట్టు. దీన్నే సాగువాటు అంటారు.ఊరు ఊరంతా ఏకమై నడుంకట్టి పని చేసుడు, అంతరాలు మరిచి కష్టసుఖాలు కలబోసుకునుడు, అందరు కలిసి పంచుకు తినుడు... ఎంత మంచి సంబురం. సంపత్ మనల్ని 'చేసుకాడికి పొయ్యద్ధం వస్తరా' అని తీసుకుపోతడు.

వరి కోసినప్పుడు– కోతవట్టుడు, కోసుడు, మెదేసుడు, కల్లం చెక్కుడు, కట్టలు కట్టుడు, కుప్పేసుడు, బంతిగొట్టుడు, గడ్డి దులుపుడు, రాశివోసుడు ఇన్ని పనులుంటే మిగతా పంటల పనులు ఇంకెన్ని ఉండాలి? "మన నాగరికతలన్నీ నాగలి కథలేనాయె". ఈ ఒక్క మాటలో నాగరికత సారాంశాన్ని చెప్పాడు సంపత్. తల్లంత ఆత్మ లేదు. కొత్తంత పండుగ లేదు. కొత్త పండుగ (కొత్త చెట్టుకొనుడు) ఎప్పటికీ పాతవడని మన ఎవుసపు పండుగ. పంట ఇంటికి రాంగనే చేసుకునే పంటల పండుగ. భూమికి, ఎద్దుకు, ఎవుసానికి, ధాన్యపురాశికి మనం చెల్లించే కృతజ్ఞత.

"ఎత్తేదా ఈ పెండ ఎన్నా ముద్దోలె/ చేసేదా ఈ పెండ చెండుబంతోలె/ చరిసేదా ఈ పెండా చందామామోలే" అని పాడడం, పెండను ఎన్న ముద్దతో, బంతితో, చందమామతో పోల్చడం. యతిప్రాసలు వాటంతటవే పడడం జానపదులకే సాధ్యం.

కనుమ పండుగ రోజు కాయకష్టం చేసే మూగ జీవాలను పూజిస్తారు. ఎన్నో పండుగలలో పనివాళ్ళను ఆదరిస్తారు. 'కాముని పున్నమి' ఆటపాటల తోటి సృష్టి పండుగ. మగవారికి కోలలు, ఆడవారి చేతుల వాయిద్యాలు, పిల్లల జాజిరి పాటలు విజ్ఞానదాయకాలు. అన్నదానమే తెలంగాణ బోనాలకు పరమార్థం.

ఇండ్లల్లకు వోయినప్పుడు అన్నదమ్ములకు ఆడబిడ్డ పెట్టేది తొలి కూరాడు.

కూరాడు దేవతగ పూజలందుకుంటుంది. కుటుంబ విలువలల్ల 'చక్కెర కుడుకలు' గొప్ప సంప్రదాయం. తోడబుట్టిన తోడు నెనరును నెత్తికెత్తుకునే సుందరమైన సువర్ణమైన వేడుక. 'గరిగబుడ్డి' భువన భాండపు సృష్టి చిత్రానికి ఒకానొక తాత్త్విక ముఖచిత్రం.

'బియ్యమిచ్చుడు' మనకు అనాది సంప్రదాయం. అన్నప్రసాదాలను అద్దానికి సమర్పించుకునుడు పరంపర. అద్దంలో ఆత్మను దర్శించడం గొప్ప తాత్వికత. మనం పూర్వీకుల నీడల వంటివాళ్ళమే. పితృదేవతలు ఎక్కడో లేరు. మనలోనే ఉన్నారు. బియ్యం ఇచ్చుడు, నలుగురికి తిండివెట్టుడు మన విధి. పోయినవారి ఆత్మలు అట్లుండనీ, కొనసాగింపు వారసులమైన మనం వారికి ఇష్టమైన పదార్థాలను పంచుడన్నది ఎంత ఆనందకరం! ఎంత ఉమ్మడితనం!

మన అలవాట్లలో జీవనశైలిలో నాటికీ, నేటికీ ఎంత తేడా ఉందో చెప్తడు రచయిత.

ఇప్పటి పిల్లలకు సరైన బాల్యమెక్కడిది? ఎన్కటి తిండి ఎంత మంచి తిండి? ఇప్పటిది మందుల తిండి. తల్లి పాలటువంటి తిండి తినుకుంట, చేదబాయిల నీళ్ళు తాగుకుంట పెరిగిన అప్పటి పిల్లలు... ఎత్తేస్తే పలుగని చిట్టెపురాళ్ళ లెక్కన గట్టిగుందురు. ఇప్పటి మన తిండి వట్టి సొప్పబెండు నమిలినట్లుగ సప్పటిది. కనుక శరీరమూ సొప్పబెండ్ల పల్లాకే. ఇప్పటోళ్ళు సెల్?ఫోన్లల్ల ఆర్డరిచ్చుడు. పార్శిల్లు ఇంటికచ్చుడు. డబ్బులల్ల వెట్టుడు. ఇంటినిండ డబ్బులు. ఒంటి నిండ జబ్బులు. షాని ఎక్కువైనంక పరేశాని ఎక్కువైంది.

అన్నం పరబ్రహ్మ స్వరూపం. మెతుకు లేకుంట ఊడ్సుకతినుడు తిండి పద్ధతి. ఒకప్పుడు చలి అన్నం పారేసేటోళ్ళే కాదు. చెత్తల కుమ్మరించే ఆలోచనే అసలు పుట్టని రోజులవి. ఇప్పుడు తిన్నదానికంటె పడేసుడే ఎక్కువ.

మనిషికి బతుకు తెరువే తరువులు. శ్రమైక జీవనంలో మమేకమైన మన సంస్కృతిలో పచ్చని చెట్లకూ, పర్యావరణానికీ మహోన్నత స్థానం. పొట్లచెట్టుకు తొలిపువ్వు పూసి పుష్పవతి అయిందని వేడుక జరపడం ఎంత సంబురం! మరి చెట్లతో పెనవేసుకున్న మన మమత లెటువాయె?

ఒకప్పుడు ఆడపిల్లకు అవసరం పడితేనే పలారాలు తీసుకపోదురు. ఇప్పుడు మగపిలగానికి వరపూజైనా పలారం ప్యాకింగే. ఇంకా మారింది. పెండ్లి రేపనంగ పిలగాడు విమానం దిగవట్టే. పసుపు బట్టలతోనే పెండ్లిపిల్ల విమానం ఎక్కవట్టే. ఏ పలారాలైనా ఆర్డరిచ్చుడు. బోర్డరు దాటిచ్చుడు. ఇగ ఇంకో పలారాలుంటయ్... తిరుపతి, కొండగట్టు, ఎములాడ, కొత్తకొండకు వొయ్యి దేవునికి మొక్కి పలారాలు తెచ్చి, ఇంటిముందట నిలవడి 'పలారముల్లో' అంటె ఆ వీధివాళ్ళు వచ్చి సంబురంగ తీసుకుందురు. పంచిపెట్టడంలోని ఆనందం అప్పటోళ్ళకు తెలుసు.

ఒకప్పుడు పిల్లలు ప్రయోజకులు కావడానికి పెద్దలు సుద్దులు చెప్పెటోళ్ళు. కథలు వినిపించెటోళ్ళు. ఇప్పుడు ఇనుటానికి పెద్దల పక్కన పిన్నలున్నరా? చెప్పుటానికి పిన్నల పక్కన పెద్దలున్నరా? మన సంసారాలెప్పుడో ఇచ్చుల్లారమాయె! మళ్ళీ మనలో మంచి అలవాట్లు పెంపొందించేలా, ప్రకృతినీ వ్యవసాయాన్ని సాటి మనుషులను గౌరవించేలా, తెలంగాణ తెలుగుభాష మాధుర్యాన్ని చాటేలా, జానపదుల కష్టసుఖాలు తెలుసుకొని ఆదరింపజేసేలా 'గంగదర్వాజ' రచన సాగింది.ఈ పుస్తకంలో తగినంత హాస్యం ఉంది. అక్కడక్కడ వ్యంగ్యం ఉంది. తెలంగాణ జీవం ఉంది. పుస్తకం నిండా రచయిత మనసు ఉంది. తెలంగాణల ఆత్మగల్ల మనుషులు, కవులు కొందరున్నరు. అందులో మట్టా సంపత్?కుమార్ రెడ్డి ఒకరు. ఆ ఆత్మను ఆలింగనం చేసుకోవాలంటే 'గంగదర్వాజ' చదవాలి.

# కంటెయినర్‌లో భారీగా డ్రగ్స్ : ఒడిస్సా టూ మహారాష్ట్ర.. వయా హైదరాబాద్

**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ శివారులో SOT పోలీసులు భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 800 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. బాలానగర్ SOT, శంషాబాద్ పోలీసులు సంయుక్తంగా జాయింట్ ఆపరేషన్ నిర్వహించారు. పట్టుపడిన డ్రగ్స్ విలువ రూ.2 కోట్ల 94 లక్షల 75 వేల రూపాయలు ఉంటుందని పోలీసులు తెలిపారు. 800 కేజీల గంజాయి కంటెయినర్ లో ఒరిస్సా నుంచి మహారాష్ట్ర హైదరాబాద్ మీదుగా తరలిస్తున్నారని విచారణలో తేలింది. కంటెయినర్ లో ఇంత పెద్ద ఎత్తున గంజాయి తరలిస్తూ పట్టుపడటం ఇదే తొలిసారి. ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు.అరకు కు చెందిన మెయిన్ పేడ్లర్ రాము పరారీలో ఉన్నాడు. ఇతను పెద్ద మొత్తంలో గంజాయిని ఇతర రాష్ట్రాలకు సప్లై చేస్తుంటాడని పోలీసులు వెల్లడించారు. కమీషన్ ఏజెంట్ కం ట్రాన్స్పోర్టర్ గా ఒడిశా కి చెందిన సోమ్ నాథ్ ఖారా ఉన్నాడు. అతను గతంలో గంజాయి రవాణా చేస్తూ అరెస్ట్ అయ్యాడు. మెయిన్ పెడ్లర్ కం రిసీవర్ సురేష్ మారుతి పాటిల్ పరారీలో ఉన్నాడు. DCM డ్రైవర్ లు సంజీవ్ విఠల్ రెడ్డి, హెూల్లప్ప, సప్లయర్ సునీల్ ఖోస్లా, జాగ సునా లను అరెస్ట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



# అవేర్ నెస్ : డోన్ట్ వర్రీ డు ఇట్ బ్యాడ్లీ!

**హైదరాబాద్ పెన్ పవర్:** విషయం ఏదైనా సరే కొందరు ఎప్పుడు చూసినా యాంగ్జైటీ అంటే... ఆందోళన, ఆత్రుత, చింత, ఆదుర్దా పడుతుంటారు. మరి ఇలాంటి వాళ్లు మానసికంగా బలంగా తయారవ్వాలంటే ఏం చెయ్యాలి? దాని గురించి బెంగేం అక్కర్లేదు దాన్నుంచి బయటపడేందుకు సైన్స్? పరంగా కొన్ని పద్ధతులు ఉన్నాయి. పరిశోధించి మరీ సైంటిఫిక్?గా నిరూపించిన ఆ పద్ధతులు ఫాలో అయితే యాంగ్జైటీ తగ్గించుకుని ఏ విషయం గురించి అయినా హెల్దీగా వర్రీ కావచ్చు!

యాంగ్జైటీకి అనేక కారణాలు ఉంటాయి. వాటిలో ముఖ్యంగా... భయం, విశ్రాంతి లేకపోవడం, చేస్తున్న పని మీద దృష్టి పెట్టలేకపోవడం, రాత్రిళ్లు నిద్ర పట్టకపోవడం, ప్రతి దానికి చిరాకు పడడం వంటివి ఉంటాయి. చుట్టు పక్కలవాళ్లతో మాట్లాడితే జడ్జ్? చేస్తారని మాట్లాడరు చాలామంది. ఆ ఫీలింగ్? వల్ల ఎప్పుడైనా మాట్లాడాల్సి వస్తే మాటల్లో నత్తి, విపరీతమైన చెమట, ముఖం ఎర్ర బడటం, పొట్టలో ఇబ్బంది వంటివి ఉంటాయి. ఇదంతా పానిక్? ఎటాక్?లా? అనిపిస్తుంది. ?అకస్మాత్తుగా వచ్చే యాంగ్జైటీ స్పైక్స్? వల్ల హార్ట్? ఎటాక్? వస్తుందేమో అన్నట్టు ఉంటుంది పరిస్థితి. దాంతో పెద్దగా అరవడం లేదా అదుపు తప్పి ప్రవర్తిస్తారు. రోజంతా అలానే ఉండే అవకాశం ఉంది. దీన్నే వైద్య పరిభాషలో 'యాంగ్జైటీ డిజార్డర్? అంటారు. దీనివల్ల భవిష్యత్తు గందరగోళంగా కనిపిస్తుంది. ఏదో ఒక టైంలో ఇలాంటిది అనుభవం అవుతుంది ఎక్కువమందికి. ఈ డిజార్డర్? కంటిన్యూ అయితే దాని ప్రభావం జీవితం మీద విపరీతంగా పడుతుంది.

మీ జీవితం మీ చేతుల్లో లేకుండా పోయింది అనిపిస్తుందా? నిర్ణయాలు తీసుకోవడంలో కష్టంగా ఉందా? కొత్త పని మొదలుపెట్టడం కష్టంగా ఉందా? అయితే 'డూ ఇట్? బ్యాడ్లీ' . ఇలా చేయడం వల్ల నిర్ణయాలు తీసుకోవడంలో స్పీడ్? పెరుగుతుంది. పనిచేయడం అనేది మొదలవుతుంది. అలా చేయకుండా యాంగ్జైటీతో ఉంటే ఆ పని ఎలా చేయాలి? ఏం చేయాలి? అనేది ఆలోచిస్తూ గంటల కొద్దీ టైం వేస్ట్? అయిపోతుంది. దానివల్ల టైం గడిచిపోవడమే కాకుండా ఒత్తిడికి గురవుతారు.

ఏదైతే అదవుతుందని...




చాలామంది ఏదైనా పని మొదలుపెట్టేముందు పర్ఫెక్ట్?గా చేయాలి అనుకుంటారు. అలాకాదంటే పర్ఫెక్ట్? టైం కోసం ఎదురుచూస్తుంటారు. దీనివల్ల కూడా పని ఆలస్యం అవుతుంది లేదా ఆ పని చేయకుండా ఆగిపోతుంది. ఈ పరిస్థితి కూడా ఒత్తిడికే దారితీస్తుంది. అదే ఆ తరువాత యాంగ్జైటీకి కారణం అవుతుంది. ఈ పరిస్థితుల్లోకి జారిపోకుండా ఉండాలంటే 'డూ? ఇట్? బ్యాడ్లీ'. ఒక్కముక్కలో చెప్పాలంటే ... ఏదైతే అది అయిందని పని మొదలుపెట్టేయాలి. అంతేకానీ, 'ఇలా చేస్తే ఏమవుతుందో? ఎండ్ రిజల్ట్? ఎలా ఉంటుందో?' అని ఆలోచించడం మానేయాలి. అప్పుడే పని మొదలుపెట్టడం చాలా ఈజీ అవుతుంది. అంతేకాదు టాస్క్? కూడా చాలా స్పీడ్?గా పూర్తయిపోతుంది. అంతకుముందు మీరు చేసిన పనులకంటే వేగంగా కంప్లీట్ అయిందనే విషయం మీకే తెలుస్తుంది. అసలు పనంటూ పూర్తయితే ఆ తరువాత ఆ పనిలో మార్పులు, చేర్పులు ఏమైనా ఉంటే చేసుకోవచ్చు.

డు ఇట్? బ్యాడ్లీ అనే మోటో కొత్త విషయాలు చేసేందుకు ధైర్యాన్ని ఇస్తుంది. అంతేనా చేసే పనిలో కొంత ఫన్? కూడా నింపుతుంది. అన్నింటికంటే ముఖ్యం రిజల్ట్? ఎలా వస్తుందో అనే ఆందోళనను ఆపేస్తుంది. దానివల్ల పని మొదలుపెట్టడం, ఆ తరువాత దాన్ని మెరుగుపరుచుకోవడం అనే విషయాలే ఆలోచిస్తుంది బుర్ర. ఇలా చేయడం వల్ల బుర్రకి ఒకరకమైన స్వాతంత్ర్యం వస్తుంది.

**ఎవర్ని వాళ్లు క్షమించుకోవాలి?**

ఇక్కడ ఒక ఉదాహరణ చూస్తే... ఫ్రెండ్స్?లో ఒకరు 'తప్పంతా నీలోనే ఉంది. జీవితాన్ని నీకు లీడ్? చేయడం రావట్లేదు' అని ఎప్పుడూ ఏదో ఒక నెగెటివ్? కామెంట్ చేస్తుంటే... అప్పటికప్పుడు వాళ్ల నుంచి దూరంగా పోవాలి అనిపిస్తుంది కదా! యాంగ్జైటీ డిజార్డర్? ఉన్న వాళ్లు తరచుగా తమ గురించి తాము అలానే అనుకుంటుంటారు. అలా అనుకుంటున్న విషయం వాళ్లు గుర్తించలేరు కూడా. ఇలా తమని తాము తక్కువగా అనుకునే వాళ్లకు వాళ్ల మీద వాళ్లకు దయ ఉండదు. అందుకే ఇలాంటి వాళ్లలో మార్పు వెంటనే మొదలు కావాలి. సొంతంగా ఎవరికి వాళ్లు వాళ్లని క్షమించుకోవడం మొదలుపెట్టాలి. ఏదైనా ఒక పరిస్థితి లేదా పని వల్ల చిరాకు పుడితే మిమ్మల్ని విమర్శించుకోవద్దు. ఒకవేళ అలాంటి ఆలోచన వస్తే వెంటనే మిమ్మల్ని మీరు బ్లేమ్? చేసుకుంటారనే విషయాన్ని మైండ్?కి చెప్పాలి. అలాంటి నెగెటివ్? ఆలోచనలను వదిలేయాలి. మీ దృష్టంతా మీరు చేస్తున్న పని మీదకు మళ్లించాలి.

**ఆందోళన వాయిదా వేసి...**

మరో ఎఫెక్టివ్? స్ట్రాటజీ... 'వెయిట్? టు వర్రీ'. ఆందోళన పడటాన్ని వాయిదా వేయాలి. చేస్తున్న పనిలో అనుకున్నట్టు కాకుండా వేరే రిజల్ట్? వస్తే... 'అయ్యో' అని వెంటనే దాని గురించి వర్రీ కావద్దు. ఆ వర్రీని కాస్త పోస్ట్?పోన్? చేయాలి. అంతేకాదు రోజులో పదినిమిషాలు వర్రీ అవడం కోసం టైం పెట్టుకోవాలి. ఆ పది నిమిషాలు మీకు ఎంత కావాల్సి వస్తే అంత వర్రీ కావచ్చు. ఇలా ఒక టైం పెట్టుకుని ఆ టైంలోనే వర్రీ అవ్వాల్సిన విషయాన్ని గుర్తు చేసుకుంటే... దాని గురించి అంతగా ఆందోళన పడాల్సిన అవసరం లేదనిపిస్తుంది. ఇక్కడ అర్థం కావాల్సింది ఒక్కటే... బుర్రలో ఆలోచనలకు మనం ఎనర్జీని ఇవ్వకపోతే అవి త్వరగా ఖాళీ అయిపోతాయని.

**ఇతరులకు చేసే సాయం**

ఈ మధ్య కాలంలో ఎవరి గురించైనా ఆలోచిస్తూ ఎంత టైం గడిపారు? ఈ ప్రశ్నకు సమాధానం 'చాలా తక్కువ లేదా అస్సలు లేనే లేదు' అయితే మీ మెంటల్? హెల్త్? హై రిస్క్? జోన్?లో ఉన్నట్టు. ఎంత పనిచేశాం? ఎంత డబ్బు సంపాదించాం? అనే విషయాల వల్ల దొరికే ఆనందం కంటే... ఇతరుల అవసరాలు తెలుసుకోవడం, వాటిని తీర్చడం, అవతలి వ్యక్తులతో ప్రేమగా మాట్లాడడంలో కలిగే ఆనందం మాటల్లో చెప్పలేనంత దొరుకుతుంది. అలాగని చుట్టుపక్కల వాళ్లనుంచి వచ్చే పొగడ్తలు ఆనందాన్ని ఇస్తాయని కాదు. ఎవరికైనా సాయం చేస్తే బుర్రలో ఉన్న యాంగ్జైటీ, బాధలు పోతాయి. ఎదుటి వాళ్ల జీవితాల్లో కొద్ది మోతాదులో మార్పు తేగలిగినా మీ మనసుకు ఎనలేని ఆనందం కలుగుతుంది.

**తెలియాల్సిన అవసరంలేదు**

నలుగురితో కలిసిమెలిసి ఉండడం అనేది మానసికారోగ్యాన్ని ఇస్తుంది. నిజానికి 'జీవించడానికి ఏం లేదు' అనుకునేవాళ్లకు జీవితం నుంచి ఆశించడానికి కూడా ఏమీ ఉండదు. ఇలా ఆలోచించే వాళ్లకి అర్థం కావాల్సింది... జీవితం వాళ్లను ఏదో చేయమని చెప్తోందని. 'నా అవసరం ఇతరులకు ఉంది'నే ఆలోచన మంచి ఫీల్? ఇస్తుంది. ఉదాహరణకు... చిన్న పిల్లలను, వయసు మీద పడిన తల్లిదండ్రులను చూసుకోవడం. వలంటీర్?గా ఉండడం?, భవిష్యత్? తరాలకు పనికొచ్చే పనేదైనా చేయడం. ఇలాంటి వాటిలో ఏ పని చేశారనేది ఆ తరాలకు తెలవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే... ఏం చేశారనేది మీ మనసుకు తెలుసు. అదిచాలు జీవితం ఎంత ముఖ్యమైనది, ఎంత భిన్నమైనది అనేది తెలిసేలా చేసేందుకు. అందుకనే డోన్ట్? వర్రీ 'డు ఇట్? బ్యాడ్లీ' అనే ఈక్వేషన్? నమ్మి హ్యాపీగా జీవితంలో ముందుకు వెళ్లిపోవాలి.

# బతుకమ్మ చీరలపై CPI ఎమ్మెల్యే కూనంనేని కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ పెన్ పవర్:**సిరిసిల్ల నియోజకవర్గ కేంద్రంలో చేనేత కార్మికులకు చేస్తున్న దీక్షకు సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. నేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బతుకమ్మ చీరలు వచ్చాక సిరిసిల్లలో ఉన్న పాలిస్టర్ వస్త్ర పరిశ్రమ పక్క రాష్ట్రాలకు తరలిపోయిందని గుర్తుచేశారు. కార్పొరేట్ కంపెనీలు వచ్చాక నేతలు పోటీ పడలేకపోతున్నారని అన్నారు. బతుకమ్మ చీరల పేరుపై కాకుండా వేరే పేరు పెట్టి ప్రభుత్వం ఆర్డర్ ఇవ్వాలని సూచించారు. ఈ మధ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్లు పేద ప్రజలకు అందని ద్రాక్షలా ఉన్నాయని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే విధంగా పన్నులు రద్దు చేస్తూ రూ.లక్షల కోట్ల రుణాలను మాఫీ చేయడాన్ని తప్పుబట్టారు, కానీ పేదలకు ఏమీ చేయడం లేదని విమర్శించారు. ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ప్రజలకు పరోక్షంగా కాకుండా ప్రత్యక్షంగా మేలు జరిగే విధంగా ఉండాలన్నారు. పేద ప్రజలకు ముఖ్యంగా ఉచిత విద్య, వైద్యం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కమ్యూనిస్టులు అధికారంలో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.

# వైరస్ రష్..ఈ సీజన్‌లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.?

**హైదరాబాద్ పెన్ పవర్:**వానాకాలం వచ్చిందంటే చాలు ఊరూరా చెక్కర్లు కొడుతుంది ఫీవర్. ఈ సీజన్?లో చిన్న క్లినిక్? నుంచి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్? వరకు అన్ని చోట్లా పేషెంట్లు 'క్యూ' కడుతుంటారు. ఈ 'క్యూ' అంతా రకరకాల వైరల్? ఫీవర్లతో బాధపడే వాళ్లదే. అంటే.. వానాకాలం వైరస్‌లకు టైం వచ్చిందని అర్థం చేసుకోవాలి. కాబట్టి ఈ సీజన్‌లో ఎంతో జాగ్రత్తగా ఉండాలి. కొందరిలో జ్వరం బయటకు కనిపించకపోయినా అలాంటి లక్షణాలతోనే ఇబ్బంది పడుతుంటారు. అందుకే..ఈ సీజన్?లో జ్వరాన్ని ఎంత నిర్లక్ష్యం చేస్తే అంత ప్రమాదం అంటున్నారు డాక్టర్లు.

వానాకాలం... వ్యాధులకు వెల్?కం చెప్పే సీజన్?. ఫీవర్లలో చాలా రకాలున్నప్పటికీ ఈ సీజన్?లో వచ్చేవి మాత్రం ఎక్కువగా వైరల్? ఫీవర్లే. వైరస్? వల్ల వచ్చే ఈ జ్వరాలతో కాస్త జాగ్రత్తగా ఉండాలంటారు డాక్టర్లు. దానికి కారణం వైరస్?లు జెట్ స్పీడ్?లో వ్యాప్తి చెందడమే. వాటి వ్యాప్తి ఎలా ఉంటుందంటే.. కొంత దూరంలో ఉన్న ఇనుమును అయస్కాంతం తన శక్తితో ఎలాగైతే లాగేసుకుంటుందో అచ్చం అలానే.. వద్దన్నా వచ్చేస్తుంది వైరల్? ఇన్ఫెక్షన్. ఈ విషయం ఇంకా బాగా అర్థం కావాలంటే కొవిడ్? వైరస్? బెస్ట్ ఎగ్జాంపుల్. కొవిడ్ మనల్ని ఎంత భయభ్రాంతులకు గురిచేసిందో తెలిసిందే. అయితే వైరల్ ఫీవర్లు ఈ కాలంలోనే ఎందుకొస్తాయో తెలుసుకునే ముందు వైరస్?లు ఎక్కడి నుంచి వస్తాయో తెలియాలి.

### అన్నింటికీ కారణం దోమే!

సాధారణంగా ఏడిస్ ఈజిప్టి.. అనే దోమ కాటు వల్ల వైరల్? ఫీవర్లు వస్తాయి. దోమలకు తేమ వాతావరణం అంటే భలే ఇష్టం. వానాకాలం వాతావరణంలో తేమ ఎక్కువగా ఉంటుంది. అందుకే ఇది దోమలకి అనుకూలంగా ఉండే సీజన్. ఈ సీజన్?లోనే వందల సంఖ్యలో కొత్త దోమలు పుట్టుకొస్తాయి. మామూలుగా ఒక జీవి పుట్టిందంటే అది పెరగడానికి కొంత టైం పడుతుంది. కానీ దోమల్లాంటి చిన్న జీవులకు ఎదిగేందుకు అంత టైం అక్కర్లేదు. అవి పుట్టిన వారం రోజుల్లోనే పెద్దవి అయిపోతాయి. అప్పటి నుంచి వాటికి వైరల్ ఇన్ఫెక్షన్ కలిగించే సామర్థ్యం ఉంటుంది. అలాంటి ఏడిస్ దోమలు కుడితే వైరస్? వంట్లో చేరుతుంది. ఆ తరువాత ఇన్?ఫెక్షన్ వచ్చి దాని లక్షణాలు బయటపడతాయి. ఒకవేళ ఆ దోమలేవో కనుక్కొని జాగ్రత్త పడాలనుకుంటే కనుక అవి చిన్న పరిమాణంలో ఉంటాయి కాబట్టి.. వాటిలో ఏడిస్ దోమ ఏదో కనిపెట్టడం కొంచెం కష్టం. అందుకే అవి కుట్టకుండా జాగ్రత్త పడాలి. పగటిపూట కుట్టే వాటిలో ఏడిస్ రకం దోమలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి పగటి పూట దోమలు కుట్టకుండా చూసుకోవడం చాలా



కీలకం అని చెప్తారు డాక్టర్లు.

### వైరల్ ఇన్ఫెక్షన్లు మూడు రకాలు

వైరల్ ఇన్ఫెక్షన్లు మూడు రకాలుగా సోకుతాయి. ఒకటి శ్వాస తీసుకోవడం.... శ్వాస తీసుకోవడం వల్ల గాల్లో తుంపర్లు ముక్కులోపలకి వెళ్తాయి. ఆ తరువాత ముక్కు దిబ్బడ, దగ్గు లక్షణాలు కనిపిస్తాయి. కొంతమందికి బ్రాంకైటిస్, న్యుమోనియా వరకు వెళ్తుంది.

రెండోది మింగడం ... రోటా వైరస్? కలుషిత ఆహారం, నీటి ద్వారా మనిషిలోకి చేరుతుంది. ఎంటిరో వైరస్ అంటే పొట్టకు సంబంధించిన వైరస్?లు. వీటివల్ల కూడా వైరల్ ఇన్ఫెక్షన్? వచ్చే అవకాశం ఉంది.

మూడోది దోమ కుట్టడం.. వైరస్? ఇన్ఫెక్ట్? అయిన దోమ మనిషిని కుట్టినప్పుడు వైరస్ ఎటాక్ అవుతుంది. ఇక్కడ తెలుసుకోవాల్సిన విషయం ఏంటంటే... పలు రకాల సూక్ష్మ జీవులు మనిషిని ఎఫెక్ట్ చేయడానికి వాటికి వేరువేరు మార్గాలు ఉంటాయి. డెంగీ, చికున్ గున్యా, ఎల్లో ఫీవర్ వంటి ఆర్బో వైరస్?లు దోమ కాటు వల్ల వస్తాయి. గతంలో గమనిస్తే ... ఫ్లూ?, కొవిడ్స్?, ఎడినో వైరస్?ల వంటివి గాలి ద్వారా సోకాయి. వైరస్?లను బట్టి అవి దాడిచేసే మార్గాలు మారుతుంటాయి. కానీ, లక్షణాలు మాత్రం ఒకేలా ఉంటాయి. తలనొప్పి, కీళ్ల నొప్పులు, జ్వరం, కఫం, దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ, లూజ్? మోషన్స్?, వాంతులు, కడుపునొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే, వైరస్ స్వభావాన్ని బట్టి వాటి ప్రభావం కనిపిస్తుంది. మామూలుగా అయితే మూడు నుంచి ఐదు రోజుల్లో లక్షణాలు బయటపడతాయి.

### మన దగ్గరే ఎక్కువ..

వానాకాలం కావడంతో దోమల సంతతి పెరిగే టైం ఇది. వాతావరణం అనుకూలంగా ఉంటే వాటి పాపులేషన్ బాగా పెరిగిపోతుంది. దాంతో వాటి వ్యాప్తి కూడా ఎక్కువగానే ఉంటుంది. ఈ సీజన్?లో ఫంక్షన్లు, పార్టీల పేరుతో ఎక్కువగా బయటకు వెళ్తుంటారు. అలాగే జనాలు ఎక్కువగా ఉన్న ప్లేసుల్లో మాస్క్? లేకుండా తిరుగుతుంటారు. గుంపులుగుంపులుగా ఉన్న చోట వైరస్? ఈజీగా వ్యాప్తి చెందుతుంది.

దాదాపు 500 రకాల వైరస్?లు ఉంటాయి. వాటిలో ఏ వైరస్ అయినా దాడి చేయొచ్చు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పేరు వినపడుతోంది.

వైరస్?ల రకాలను బట్టి వాటి పేర్లు మారుతుంటాయి. అయితే, మనుషులు ఎక్కువగా ప్రయాణాలు చేయడం వల్ల వైరస్? వ్యాప్తి ఎక్కువ జరుగుతుంది. ఒక వెహికల్ ఎలాగైతే ఒక చోట నుంచి మరో చోటుకి వెళ్తుందో అలాగే వెక్టార్ కూడా ప్రయాణిస్తుంది.

మనుషులు, వైల్డ్? లైఫ్?తో దగ్గరగా ఉంటున్నారు. ఆ వాతావరణంలోకి మనం, మన వాతావరణంలోకి అవి రావడం వల్ల వాటి నుంచి వ్యాపించే వైరస్?లు కూడా ప్రమాదకరంగా మారుతున్నాయి. ఇంతకుముందు ఎప్పుడో గానీ స్పొరాడికా అనేది వచ్చేది కాదు. కానీ ఇప్పుడు రెగ్యులర్‌గా అలాంటి కేసులు చూస్తున్నాం.

### సింప్టమాటిక్ ట్రీట్‌మెంట్

చాలావరకు సింప్టమాటిక్ ట్రీట్?మెంట్ సరిపోతుంది. లక్షణాలను బట్టి జబ్బు తగ్గించేందుకు మొదట ప్రయత్నిస్తారు. స్వైన్? ఫ్లూకి తప్ప చాలావరకు వైరల్ ఇన్ఫెక్షన్?లకు సింప్టమాటిక్ ట్రీట్?మెంట్ చేస్తారు. ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన మరో విషయం ఫ్లూ వైరస్?లకు యాంటీబయాటిక్స్ లేవు. మెడికల్? షాపులకు వెళ్లి మెడిసిన్స్? కొనుక్కుని అస్సలు వాడొద్దు. యాంటీ బయాటిక్స్ ఎక్కువగా వాడడం వల్ల యాంటీబాడీస్ పెరుగుతాయి. యాంటీ బయాటిక్స్ వాడాల్సిన అవసరం వచ్చినప్పుడు అవి పనిచేయకుండా పోతాయి. కాబట్టి ఎడాపెడా యాంటీ బయాటిక్స్ వాడొద్దు.

సాధారణంగా జ్వరాన్ని మన బాడీ, మూడు నుంచి ఐదు రోజుల్లో రికవర్? చేస్తుంది. అలా జరగడం మంచిది. అలాకాకుండా యాంటీబయాటిక్స్?కి శరీరాన్ని అలవాటు చేయకూడదు. వైరల్ ఇన్ఫెక్షన్?లకు ఫ్లూయిడ్ ఇవ్వడం, హైడ్రేషన్, న్యూట్రిషన్ మెయింటెయిన్ చేయడం, కాంప్లికేషన్స్? వచ్చినప్పుడు అందుకు తగిన ట్రీట్?మెంట్ ఇవ్వడం వంటివి తప్ప వైరల్ ఇన్ఫెక్షన్?లకు ప్రత్యేకించి ట్రీట్?మెంట్ ఏమీ ఉండదు.

ఈ సీజన్?లో స్కూల్? పిల్లల విషయంలో కాస్త ఎక్కువ జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే స్కూల్స్?లో పిల్లలు గుంపులు గుంపులుగా తిరుగుతుంటారు. అలాంటి చోట్ల పరిసరాలు శుభ్రంగా లేకపోతే దోమలు ఉంటాయి. అక్కడ ఒకరికి దోమ కుట్టి జ్వరం వస్తే... అది ఇంట్లో వాళ్లకు కూడా వ్యాపించే ప్రమాదం ఉంది. వైరల్ ఇన్ఫెక్షన్ అనేది అంటువ్యాధి. దీనిపై పీడియాట్రిషన్ డాక్టర్ కరుణ మాట్లాడుతూ.. "వైరస్? వల్ల ఫీవర్ వస్తుంది. కాబట్టి దాన్ని వైరల్ ఫీవర్? అంటాం. రూపాన్ని మార్చుకుంటూ ఉంటుంది కాబట్టి 'వైరస్' అంటాం. వైరల్? ఇన్ఫెక్షన్లకు ప్రత్యేకించి ఒక ట్రీట్?మెంట్ అనేది ఉండదు. అదే బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ అయితే ఆ బ్యాక్టీరియాకి తగ్గట్టు కచ్చితమైన ట్రీట్?మెంట్ ఉంటుంది. బ్యాక్టీరియాని కల్చర్ చేసి సెన్సిటివిటీ ఎలా ఉంది? ఏ మందు పనిచేస్తుంది? అనేది చూస్తారు. వైరస్? విషయానికొస్తే.. డెంగీ, చికున్ గున్యా, జికా, చాందిపుర వంటి పేర్లు వినిపిస్తున్నాయి. ఈ వైరస్?లన్నింటికీ కారణం ఒకటే. అది.. ఏడిస్ దోమ. ఆ దోమ కుట్టడం వల్ల ఈ వైరస్ వ్యాప్తి జరుగుతోంది. గుజరాత్?లో చాందిపుర వైరస్ ఎక్కువగా ఉందని పదుల సంఖ్యలో చనిపోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. అయితే ఈ వైరస్ ఇంతకుముందు ఆంధ్రప్రదేశ్?లో కూడా 2003లో వచ్చిన సమాచారం ఉంది.

### మళ్లీ మళ్లీ రావచ్చు

ప్రస్తుతం అయితే మన దగ్గర డెంగీ, చికున్ గున్యా కేసులు ఎక్కువగా ఉన్నాయి. ఈ డెంగీ, చికున్? గున్యా ఫీవర్లకు కారణమైన వైరస్?ని 'ఫ్లేవీ వైరస్' అంటాం. ఇది నాలుగు రకాలుగా ఉంటుంది. లైఫ్? టైంలో నాలుగు సార్లు డెంగీ ఫీవర్ అనేది రావచ్చు. ఒకసారి మైల్డ్?గా వచ్చిపోయాక మన బాడీలో యాంటీ బాడీస్? ఉంటాయి. కాకపోతే ఆ యాంటీ బాడీస్? వైరస్?తో పోరాడేందుకు సరిపోవు. దాంతో మళ్లీ వచ్చే అవకాశం ఉంది. నాలుగు రకాల్లో సివియర్?గా ఉండే వైరస్ కూడా ఎటాక్? కావచ్చు. మొత్తంగా చూస్తే.. డెంగీ ఫీవర్ అనేది ప్రజల్లో 85 శాతం ఉంటుంది. అది వస్తే.. జ్వరం, తలనొప్పి, వాంతులు, కంటి వెనక నొప్పి, దద్దుర్లు, కీళ్ల నొప్పులు వస్తాయి. పారాసెటమాల్? వాడడం, శరీరాన్ని హైడ్రేటెడ్?గా ఉంచుకోవడం వల్ల 85 శాతం మందిలో తగ్గిపోతుంది.

# శంషాబాద్‌లో భారీగా డ్రగ్స్ స్వాధీనం..

# రూ.11కోట్ల విలువైన గంజాయి

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ శివారులో SOT పోలీసులు భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పీఎస్ లిమిట్స్ లో గంజాయి పట్టుబడింది. దాదాపు 11 కోట్ల రూపాయల విలువైన గంజాయిని సీజ్ చేశారు SOT పోలీసులు. సంగిగూడ చౌరస్తాలో వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు... ఓ కంటైనర్ లో భారీగా గంజాయిని గుర్తించారు. కంటైనర్ తో పాటు ఓ వ్యక్తిని సైబరాబాద్ కమిషనర్ ఆఫీసర్ కు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



